


ఘనంగా 15 అడుగుల ఎత్తైన బతుకమ్మ

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు : 14



## ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వార్త 2లో

# ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలి

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ చేయకూడదు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు. చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ...మిగతా 2లో



## గ్రూప్ 2 ఫలితాల్లో ఎమ్‌పిఓగా నియామకమైన రజిత

**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించినటువంటి గ్రూప్ 2 ఫలితాల్లో ర్యాంక్ 850 తో శాలిగౌరారం మండలంలోని శాలి లింగోటం గ్రామానికి చెందిన జాల రజిత కు ఎమ్ పి ఓగా నియామకం కావడం జరిగింది ఆమె అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించి పదవ తరగతి వాళ్లలా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్ మోడల్ ప్రభుత్వ కళాశాల లో డిగ్రీ మల్లికార్జున డిగ్రి కాలేజీలో పూర్తి చేసి చిన్నతనం నుండే చదువుపై ఆసక్తి పెంచుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో నిన్న వెలువడినటువంటి గ్రూప్ టు ఫలితాల్లో ఎమ్ పి ఓ గా నియామకవడం జరిగింది ఆమె నియామకం పట్ల వారి కుటుంబ బంధుమిత్రులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు




# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

### ప్రభుత్వ ప్రయివేటు స్థలాల్లో ప్లెక్సీలు బ్యానర్లో తొలగించాలి:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, నోడల్ అధికారులు,స్థానిక స్థాయిలో ఎంసిసి అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాల యాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు, బ్యానర్లు, ప్లెక్సీలు, అడ్వర్టయి జ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, భాస్కర్ రావు, జెడ్పి సీఈవో శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,చౌటుప్పల్ భువనగిరి కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.






2
లో..

## జడ్పిటిసిపైనే అందరి గురి...

ఓసీలకు అవకాశం లేని ఎంపీటీసీ సర్పంచు రిజర్వేషన్

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చుట్టూ ప్రదక్షిణలు

# అమీనాబాద్ లో ఘనంగా 15 అడుగుల ఎత్తైన బతుకమ్మ



అనంతగిరి, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:



మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో సీతయ్య నగర్ ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం బతుకమ్మ ఆఖరు రోజు సందర్భంగా నవ దుర్గా యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో 70క్వింటాలతో రకరకాల పూలతో 15 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను సిద్ధం చేసి బతుకమ్మను ప్రతిష్టించి దుర్గా మాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం గ్రామంలో ఆయా వీధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. కోలాటాలు, బతుకమ్మ పాటలతో మార్మోగింది. ఆనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫ్రెండ్స్ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరిూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోయార్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.



# ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):



జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల విధులను ఎలక్షన్ కమిషన్ నియమాలకు అనుగుణంగా సక్రమంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలోని సమావేశ మందిరంలో త్వరలో నిర్వహించు జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్నందున సదరు ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలని,ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు పాటించాలని,ఎలాంటి తప్పు జరిగినా అవి ఎన్నికల మీద, శాంతి భద్రతల మీద తీవ్రప్రభావం చూపుతాయని అన్నారు. అధికారులు ఎన్నికల విధులు బాధ్యతతో నిర్వహించాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారులు ప్రిసైడింగ్ అధికారుల కరదీపిక పుస్తకాన్ని క్షుణ్ణంగా చదువుకోవాలని,అర్థం కాని పక్షంలో మాస్టర్ ట్రైనర్స్ ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ రూల్స్ ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని,ఎలక్షన్ ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. మండలాలలో పిఓ, ఓపిఓలకు శిక్షణ ఇవ్వాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సీఈవో వి.వి.అప్పారావు, డిపిఓ యాదగిరి, డీఎఫ్ఓ సతీష్, మాస్టర్ ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసిపైనే అందరి గురి...

## ఓసీలకు అవకాశం లేని ఎంపీటీసీ సర్పంచు రిజర్వేషన్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చుట్టూ ప్రదక్షిణలు

సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో ఓసి అభ్యర్థులకు ఎంపీటీసీలు సర్పంచులుగా పోటీ చేసే అవకాశాలు లేకపోవడంతో ఓసి అభ్యర్థులంతా జడ్పిటిసి పదవిపైనే గురిపెట్టినట్లుగా తెలుస్తుంది. ఓసీలతో పాటు ఇతర వర్గాలు సైతం జడ్పిటిసి కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం జడ్పిటిసి, ఎంపీపీ పదవులు జనరల్ స్థానాలుగా కేటాయించారు. కానీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించడంతో రిజర్వేషన్లు ఓసి అభ్యర్థులకు పోటీ చేసే అవకాశాలు లేకుండా పోయాయి. ఓసీలు లేని చోట, పూర్తిస్థాయిలో గిరిజనులు ఉన్నచోట జనరల్ స్థానాలుగా కేటాయించడం వల్ల పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే ఎంపీపీ పదవిపై ఆశలు పెట్టుకున్న కొందరు నాయకులకు వారు పోటీ చేసే స్థానాలలో అనుకూలమైన రిజర్వేషన్లు రాకుండా పోయాయి. దీనితో వారు కూడా జెడ్పిటిసి స్థానంపై గురిపెట్టినట్లుగా తెలుస్తోంది. దీనితో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి జెడ్పిటిసి పదవి కోసం పదిమంది వరకు పోటీ పడుతున్నట్లుగా తెలుస్తుంది. టిఆర్ఎస్ పార్టీ నుంచి కూడా నలుగురు పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. ఇక బిజెపి సిపిఎం పార్టీలు జడ్పిటిసిగా పోటీ చేస్తాయా లేదా అన్నది నామినేషన్ల వరకు వేచి చూడాల్సిందే. సిపిఐ పార్టీ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో కలిసి ఎన్నికల ప్రయాణం కొనసాగిస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ నుంచి...

సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసి పదవిపై అధికార కాంగ్రెస్ పార్టీలో అధిక పోటీ నెలకొన్నట్లుగా తెలుస్తుంది. అందులో ప్రధానంగా ఇప్పటివరకు ఎంపీపీ పదవిలో కొనసాగిన గుత్తా ఉమా రెడ్డి భర్త ప్రేమ్చందర్ రెడ్డి ఎన్నికల బరిలో నిలవనున్నట్లుగా తెలుస్తుంది. సంస్థాన్ నారాయణ గ్రామానికి చెందిన డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ సైతం జడ్పిటిసి పదవిని ఆశిస్తున్నట్లుగా తెలుస్తుంది. సింగిల్ విండో మాజీ చైర్మన్ జంగారెడ్డి సైతం జడ్పిటిసి టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. చిమిర్యాల మాజీ సర్పంచ్ గా పనిచేసిన దోనూరు జైపాల్ రెడ్డి జెడ్పిటిసి పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. గతంలో జెడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయిన గుడిమల్కాపురం గ్రామానికి చెందిన ముద్దంగుల నరసింహ మరో మారు తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లుగా తెలుస్తుంది. ఇదే గ్రామానికి చెందిన మన్నే నర్సిరెడ్డి సైతం జడ్పిటిసి టికెట్ రేసులో ఉన్నట్లుగా తెలుస్తుంది. మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన మునగాల రమణారెడ్డి సైతం జడ్పిటిసి పదవిపైనే గురిపెట్టినట్లుగా తెలుస్తుంది. సీతయ్య తండా కు చెందిన మాజీ ఎంపీపీ, జడ్పిటిసిగా పనిచేసిన వాంకుడోత్ బుజ్జి నాయక్ మరో మారు జడ్పిటిసి పదవిని ఆశిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, గతంలో జెడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వంగూరు సత్తయ్య యాదవ్ మరో మారు జడ్పిటిసి పదవిపై కన్నేసినట్లుగా తెలుస్తుంది. డిసిసి కార్యదర్శి డాకు తండాకు చెందిన కరెంటు బిక్షపతి నాయక్ సైతం జడ్పిటిసి పదవిని ఆశిస్తున్నారు. వేరే కాకుండా మరో ఇద్దరు కూడా అవకాశవస్తే పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. జడ్పిటిసి పదవిని ఆశిస్తున్న ఈ నాయకులంతా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వద్ద టికెట్ల కోసం ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికల ఖర్చులు మొత్తం ఎవరికి వారే భరిస్తామని టికెట్ ఇస్తే చాలని వీరంతా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరుకున్నట్లుగా తెలుస్తుంది. ప్రతినిత్యం ఇంటి చుట్టూ తిరుగుతూ ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తుంది. మరో నాయకుడు తనకు టికెట్ కేటాయిస్తే ఎంపీటీసీల ఖర్చుతో పాటు ఎన్నికలకు ఎంత ఖర్చైనా భరిస్తానని పార్టీ ఫండ్ గా మరో 50 లక్షలు ఇవ్వడానికి కూడా ముందుకు వచ్చినట్లుగా తెలుస్తుంది. టికెట్ల ఆశిస్తున్న నాయకులు ఇప్పటికే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ప్రసన్నం చేసుకోవడానికి ఆయన చుట్టూ ఎవరికి వారే తిరుగుతున్నట్లుగా తెలుస్తుంది.

బిఆర్ఎస్ నుంచి..

సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసి గా రాచకొండ మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ ప్రధానంగా పోటీలో ఉన్నట్లుగా ప్రచారం సాగుతున్నది. అల్లం దేవి చెరువు గ్రామానికి చెందిన సర్పంచ్ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ సైతం జడ్పిటిసి పదవిపై కన్నేసినట్లుగా తెలుస్తుంది. జనగాం గ్రామానికి చెందిన ఆందోజు శంకరాచారి సైతం జడ్పిటిసి లేదా ఎంపీపీ పదవిని ఆశిస్తున్నట్లుగా తెలుస్తుంది. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ సైతం జడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఇక బిజెపి సిపిఎం పార్టీల నుంచి జడ్పీటీసీగా పోటీలా ఉంటారా లేదా అనేది ఇంకా తెలియ రాలేదు.

# సమాజ దిశా నిర్దేశంలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకం

### పెండింగ్ డీఏలు, హెల్త్ కార్డులు, పిఆర్సి వెంటనే మంజూరు చేయాలి

### విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య





**కోదాడ టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

సభ్యుల క్రియాశీలక భాగస్వామ్యంతోనే విశ్రాంత ఉద్యోగ సంఘం బలోపేతం అయిందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం యూనిట్ జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఏలు హెల్త్ కార్డులు పి ఆర్ సి ని వెంటనే మంజూరు చేయాలన్నారు. పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు అన్నారు. ఈ సందర్భంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం గత ఏడాదికాలంగా చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదికను సభ్యులు చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, విద్యాసాగర్ రావు, హనుమారెడ్డి, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య,ఖలీల్ అహ్మద్, ఇక్బాల్, వీరారెడ్డి, హమీద్ ఖాన్, వరప్రసాద్, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# 22 ఏళ్లకే డిఎస్పీ కొలువు సాధించిన కట్టవారి గూడెం యువకుడు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కట్టవారి గూడెం గ్రామానికి చెందిన దాసరి రాహుల్ 22 సంవత్సరాల చిన్న వయసులో నే తొలి ప్రయత్నంలోనే పెద్ద కొలువు సాధించి ప్రతిభను చాటడంతో పాటు ఔరా అనిపించాడు.రాహుల్ తల్లిదండ్రులు దాసరి శ్రీనివాస్, సరిత ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.రాహుల్ నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతూనే మధ్యాహ్నం సివిల్స్ కి ప్రిపేర్ అయ్యాడు.2023లో డిగ్రీ పూర్తి చేసిన రాహుల్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 లో విడుదల చేసిన అనుబంధ గ్రూప్ వన్ నోటిఫికేషన్ ద్వారా గ్రూప్ వన్ కి అప్లై చేసి దాన్ని సాధించాలని లక్ష్యంతో కేవలం తక్కువ సమయంలోనే కష్టపడి తన లక్ష్యాన్ని సాధించాడు.ఈ లక్ష్యసాధనలో 471 మార్కులతో రాష్ట్రస్థాయిలో 220 ర్యాంకుతో డిఎస్పీ ఉద్యోగం సాధించాడు. రాహుల్ నేరేడుచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు అయిన తన తాతయ్య అమ్మమ్మ చింతమల్ల సైదులు, కోటేశ్వరమ్మ ప్రోత్సాహంతో, తల్లిదండ్రులు,మేనమామ చింతమల్ల రాంబాబు మార్గదర్శక త్వంలో రాహుల్ డీఎస్పీ గా ఉద్యోగం సాధించాడు.దీంతో రాహుల్ నాయనమ్మ దాసరి సైదమ్మ తో పాటు స్నేహితులు, బంధువులు,గ్రామస్థులు తమ అభినందనలు రాహుల్ కి తెలియజేయడంతో పాటు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదానం పుణ్యకార్యం

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

అన్నదానం పుణ్యకార్యమని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ ఐదవ వీధిలో



విగ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అనంతరం బతుకమ్మ వేడుకల్లో స్థానికులతో కలిసి కోలాట ప్రదర్శనలో పాల్గొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా గౌరమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బతుకమ్మ వేడుకలకు అన్ని విధాలుగా సహకరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తుముల సాయికుమార్, శ్రీ లోజు కృష్ణ చారి, దేవరపల్లి వెంకటరామిరెడ్డి, లంకెల శ్రీనివాస్ రెడ్డి, ఆత్మూరి కొండల్, మహేష్ రెడ్డి,వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, సతీష్ రెడ్డి,చిత్తలూరు శివయ్య, అగ్గడి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

### వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**కోదాడ టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు పెరుగుతుంది

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో యర్రా వెంకట్ నారాయణ జ్ఞాపకార్థం అన్నదానాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు పెరుగుతుందని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మాజీ సర్పంచి ఎమ్మెల్యే ఎర్నేని వెంకటరత్నం బాబు కుసుమ దంతులు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఎర్ర భారతమ్మ, శ్రీ నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఏడాది అన్నదానం నిర్వహిస్తున్న దాతలను అభినందించారు. కాగా సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు యర్రా శ్రీనివాసరావు, యర్రా చంద్రశేఖర్, బిక్కుమళ్ళ నాగభూషణరావు, యర్రా వశిష్ఠ,మరియు నాగు బండి రంగా, పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకటనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు,మహంకాళి సత్యనారాయణ, గరినే శ్రీధర్, యాద సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



# పోయిరా గౌరమ్మ... మళ్లొచ్చే ఏడాదికి తిరిగి రావమ్మా..!

## మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి):**






పోయిరా గౌరమ్మ'.. మళ్లొచ్చే ఏడాదికి తిరిగి రావమ్మ' అంటూ.. ఆడబిడ్డలంతా బతుకమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. మరోవైపు ఉయ్యాల పాటలతో గ్రామాల్లోని చెరువుల పరిసరాలు పులకించిపోయాయి. వందలాది మంది మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. ఆడిపాడారు. తంగేడు.. బంతి.. చామంతి.. ఇలా తీరొక్క పూలతో పల్లె..పల్లె మురిసిపోయింది. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన బతుకమ్మలు మహిళల కళాభిరుచిని చాటి చెప్పాయి. 'ఎంగిలిపూల'తో మొదలైన పూల జాతర సోమవారం సద్దుల బతుకమ్మతో ముగిసింది. సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను తయారు చేసారు. సాయంత్రం మండల కేంద్రమైన తుంగతుర్తి తో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు ప్రధాన కూడళ్లలో పేర్చిన బతుకమ్మలను పెట్టి వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ ఆడారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని చెరువు కుంటల వద్ద ధగధగ మెరిసే విద్యుత్తు కాంతులను అమర్చారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



**నాంపల్లి, సెప్టెంబర్,29(ప్రజా జ్యోతి):**

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సంధర్భంగా మండలంలోని పసునూర్ లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ కి గ్రామ యువత కోరిక మేరకు మండల తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏవీ రెడ్డి రూ.10 వేలు బహుకరణ చేశారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు వీరమల్ల శేఖర్ కిట్టు ను అందజేయగా, షేక్ అబ్బాస్ షీల్డ్ ధాతగా , దండిగ సాలయ్య బహుమతులను అందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. అనంతరం ఏవి రెడ్డి విజేతలకు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వాహకులు మల్లేష్, వినోద్ ,కోటేష్ టీం లు ధాతలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే షేక్ అబ్బాస్, సాలయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరక ధృఢత్వానికి తోడ్పడతాయని, యువత క్రీడా స్ఫూర్తితో ఉండాలని మరియు క్రీడలతో పాటు గ్రామాభివృద్ధి కి తోడ్పడాలని తెలిపారు.

# గిరిజన తెగల మధ్య వైరద్యాలు సృష్టించే పార్టీలకు స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్పండి

## - తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 29,( ప్రజాజ్యోతి ):**

గిరిజన తెగల మధ్య వైరుధ్యాల సృష్టించే పార్టీలకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, జిల్లా అధ్యక్షుడు బానోత్ నాగేశ్వరరావు కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగాఉన్న సోయం బాబురావు ద్వారా




లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి బిజెపి లబ్ది పొందిందని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారనిఆరోపించారు. వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు. అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం -2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100 శాతం స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా, కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయ న్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు బిజెపి,కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాబు నాయక్, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా చండి హెూమం

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25 వార్డులో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద సోమవారం మహా చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీ హెూమం అనేది పవిత్రమైన శక్తివంతమైన హెూమం అని, జీవితంలో అడ్డంకులు తొలగడానికి శత్రువులపై విజయం సాధించడానికి కోరికలు నెరవేరడానికి శుభప్రదమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి సురేష్,పెండ్యాల మణి కుమార్,నేతి వేణు,శ్రీ రామదాసు ప్రశాంత్,శబరీ,మహేష్,సాయి,నరేష్,పవన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగ నోట్లు చలామణి చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**భువనగిరి,సెప్టెంబర్ 29**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని పల్లెర్ల నాగేంద్రబాబు,కిలానగర్ లో మొబైల్ షాప్ నడుపుకుంటూ జీవనం,సాగిస్తున్నాడు.సోమవారం ఉదయం 11:29 నిమిషాలకు అతని వద్దకు ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తన దగ్గర,11 వేల రూపాయల నగదు ఉందని,తన బంధు వులకు ఫోన్ పే చేయాలి అని రిక్వెస్ట్ చేయగా అట్టి మొబైల్ షాప్,ఓనర్ తన యొక్క ఫోన్ పే ద్వారా అతను చెప్పిన నెంబర్కు ఫోన్ పే చేసినాడు.. తర్వాత అట్టి వ్యక్తి ఇచ్చినటు వంటి 11,000 నగదును తీసుకున్నాడు ఆతరువాత చెక్ చేయగా,అవి నకిలీవని తెలిసింది.ఇట్టి నకిలీ నోట్లను,నిజమైన నోట్లు గా నమ్మపలికి మార్చిన టువంటి వ్యక్తి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోగలరు అని కోరగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు, ప్రారంభించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,పండగ పూట ఎవ్వరు కూడా దొంగ నోట్లు తీసుకొని మోసపోవద్దని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి నోట్లు,తీసుకో వాలని వ్యాపాం స్తులకు సూచించారు. ఎవరైనా నువ్వు మా నస్పదంగా కనిపించి న వెంటనే,పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**రాజాపేట, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి):**

పోయిరా గౌరమ్మ'.. మళ్లొచ్చే ఏడాదికి తిరిగి రావమ్మ' అంటూ.. ఆడబిడ్డలంతా బతుకమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. మరోవైపు ఉయ్యాల పాటలతో గ్రామాల్లోని చెరువుల పరిసరాలు పులకించిపోయాయి. వందలాది మంది మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. ఆడిపాడారు.తంగేడు.. బంతి.. చామంతి.. ఇలా తీరొక్క పూలతో పల్లె..పల్లె మురిసిపోయింది. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన బతుకమ్మలు మహిళల కళాభిరుచిని చాటి చెప్పాయి. 'ఎంగిలిపూల'తో మొదలైన పూల జాతర సోమవారం సద్దుల బతుకమ్మతో ముగిసింది.సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను తయారు చేసారు. సాయంత్రం మండల కేంద్రమైన తుంగతుర్తి తో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు ప్రధాన కూడళ్లలో పేర్చిన బతుకమ్మలను పెట్టి వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ ఆడారు.చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని చెరువు కుంటల వద్ద ధగధగ మెరిసే విద్యుత్తు కాంతులను అమర్చారు.



# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను తీరొక్క పూలతో పేర్చి సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో గౌరీ దేవిని పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రం లో ఉందన్నారు.మన సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. బతుకమ్మను మన ఇంటి దేవతగా పూజించే సాంప్రదాయం ఆనాదిగా వస్తుందని చెప్పారు.మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించే బతుకమ్మ తో ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, అనురాగం, ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ లు గోదాల భారతమ్మ రంగారెడ్డి,పగిళ్ల సుమిల,తంగెళ్ల సంగీత,ఎడ్ల విజయకుమారి ,వల్లపు మంజుల,గొట్టెముక్కల సమత,ఉమారాణి,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరులో వాయనాల పంపిణి

**మహిళలకు వాహనాలను అందజేస్తున్న నిర్వాహకులు**

**బతుకమ్మ పండుగ తో మహిళలుబతుకమ్మ పండుగ తో మహిళలు**

**ఆలేరు, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):(**

పకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆలేరు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యాలాద్రి లు అన్నారు. సోమవారం ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరు లోని స్థానిక పెద్ద వాగు వద్ద మహిళలకు వాయనాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో మహిళలు భక్తి శ్రద్దలతో పూజించే పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. బంతి, చేమంతి, గునుగు, తంగేడు తదితర పూలతో బతుకమ్మను చేసి, మహిళలు ఆనందంగా జరుపుకునే పండుగ. తెలంగాణకు బతుకమ్మ పండుగ బ్రాండ్ అంబాస్సిడర్ అన్నారు.. మనస్సును, నీళ్లను శుభ్రం చేసే ఆనందాల



పండుగ.ఈ పండుగ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో వాయనాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గత పాతిక సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో బండిరాజుల శంకర్, సంస్థ ఫౌండర్, ఆలేరు మాజీసర్పంచ్ ఆకవరం మోహన్




రావ్, డైరెక్టర్ మహమ్మద్ కుర్షీద్ పాషా,మాజీ సర్పంచ్ సందుల సురేష్,మాజీ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి, జూలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, మహమ్మద్ బాబు, చెక్క ఎ మల్లేశం,దూడం మధు, జానకి, మున్నీ బేగం, కుర్షీదా, ఫహీజా, సత్పాల్,బజ్జూరి రవి, అనితా బాయి,చింతకింది వెంకటేష్ తదితరులున్నారు.

# ముగ్గురు పిల్లల జీవోను ఎత్తివేయాలి: సిపిఐ

**సిపిఐ నాయకుడు చెక్క వెంకటేష్**

ఆలేరు, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న అభ్యర్థులు పోటీకి అనర్హులనే జీవోను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఈ జీవో వల్ల అనేక అభ్యర్థులు అన్యాయం ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇలాంటి నిబంధన లేకుండా కేవలం స్థానిక సంస్థలకే పరిమితం చేయడం అన్యాయమని విమర్శించారు. దేశంలో జనాభా పెరుగుదల కోసం ప్రభుత్వాలు వివిధ చర్యలు చేపడుతున్న తరుణంలో ముగ్గురు పిల్లల జీవో కొనసాగించడం సరైనది కాదని పేర్కొన్నారు. అందరికీ సమాన హక్కులు కల్పించాలంటే ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ

**గుండాల సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తూతీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఊరు వాడా ఏకమై ఆటాపాటలతో గౌరమ్మను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. బతుకమ్మను పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు తంగేడు ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు సద్దులను నైవేద్యం పెట్టి పూజలు చేస్తారు అనంతరం రాత్రి వరకు ఆట పాటలతో గ్రామాలలోని చెరువుల పరిసరాలు విద్యుత్ కాంతులతో పులకరించిపోయాయి ఆడబిడ్డలంతా ఒక దగ్గరికి చేరి బతుకమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు మరోవైపు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడి అమ్మవారిని కొలిచి బతుకమ్మను "పోయిరా గౌరమ్మ మల్లొచ్చే ఏడాదికి తిరిగి రావమ్మా" ఆటపాటలు బతుకమ్మను నిమర్జనం చేస్తారు.





# ప్రభుత్వ ఉద్యోగి పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి

**భువనగిరి,సెప్టెంబర్ 29**



(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని రైతు బజార్లో,అఫ్జల్ అనే ప్రభుత్వ ఉద్యోగి సూపరిండెంట్ స్థాయి, అధికారి గా విధులు,నిర్వహి స్తున్న తరుణం లో,అధికారిపై రైతు బజారు లో సంబంధం లేని వ్యక్తులు, మరియు షాపు,యజమానులు దాడి చేసి దుర్భాశలాడి అధికారికి చెందిన సెల్ ఫోన్ లు గుంజుకొని,కొట్టారని బాధిత అధికారి స్పృహ తప్పి పడిపోవడం తో హుటా హుటిన, ఆసుపత్రి కి తరలించిన, వ్యాపారులు,ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న టీఎన్జీవో, రాష్ట్ర,అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి,ఆ అధికారితో ఫోన్ లో మాట్లాడి పరామర్శించి,ధైర్యం చెప్పి చికిత్స జరిగే విధానాన్ని తెలుసుకో వడం జరిగింది.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా టీఎన్జీవోస్ కార్యదర్శి ఎండీ ఖదీర్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు భగత్ ఆదేశాలతో వెంటనే తన యూనియన్ నాయకుల తో ఆసుపత్రి కి వచ్చి బాధిత అధికారిని పరామర్శించి మనో ధైర్యం కల్పించడం జరిగిందని అన్నారు.అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగి అఫ్జల్ పై ఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల జోలికి ఎవరైనా వస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఉద్యోగులకు అండగా టీఎన్జీవోస్ ఉంటుందని ప్రభుత్వ ఉద్యోగులందరూ ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పరామర్శించిన వారిలో మెడికల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు వెంకట రమణ రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట రాజ్,హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ భువనగిరి పట్టణ అధ్యక్షులు,కె ఆనంద్ ఎస్,ఆనంద్,వెటర్నరీ ఫోరమ్ నాయకులు,జహంగీర్ శేఖర్ అదే విధంగా టీచర్స్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ లో మహాచండీయాగం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమ పూజ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహచండియాగం లో కమిటీ సభ్యులు మహిళలు పాల్గొని యాగం నిర్వహించారు.ప్రజలు సుభిక్షంగా ఉండాలని యాగం నిర్వహించారు.అమ్మవారి 17వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రతిష్టించి కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.నేటి అమ్మవారి ప్రతిరూపం మహచండి అవతారం నిర్వహించారు.కాలనీ యువత,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం సరస్వతి పూజ నిర్వహించి పిల్లలకు అమ్మవారి కృప కల్గి ఉన్నత చదువులు వర్ధిల్లాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్వర్ణ సింగ్,నిమ్మల వెంకన్న,గంజి సంతోష్, మధుసూదన్, లింగయ్య, రమేష్,సునీత,హేమలత,లక్ష్మి,రేణు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**హాలియా,సెప్టెంబర్29ప్రజా జ్యోతి)**

బతుకమ్మ సంబరాల్లో భాగంగా చివరి రోజు సోమవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసం సాయి బృందావని కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మహిళలు తీరొక్క పూలు తీసుకొచ్చి గౌరమ్మను అందంగా అలంకరించారు. కాలనీ మహిళలంతా ఒకచోట కూడి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు చరుస్తూ ఆడి పాడారు. తమ భక్తి పాటల ద్వారా అమ్మవారిని స్మరించుకున్నారు. గత ఐదు సంవత్సరముల నుండి మహిళలను ప్రోత్సహిస్తూ బతుకమ్మ ఉత్సవాలు సాయి బృందా వని కాలనీ లో కార్యక్రమాలు చేపట్టడం గమనార్హం. అనంతరం సాగర్ ఎడమ కాలువలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

### చీదెళ్ళ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో బతుకమ్మ సమానత్వ సంబరాల పేరుతో కులమతాలకు అతీతంగా సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట ఉంచి బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా ఆడి పాడారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలు తిలకించడానికి వచ్చిన గ్రామ ప్రజలు మాట్లాడుతూ బతుకమ్మ పండగ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిక అని మహిళలు పూలను పూజించే పండుగ గొప్ప పండుగ అన్నారు. గ్రామ ప్రజలందరికీ పండుగ విశిష్టతలు తెలిసే విధంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించిన ఆడపడుచులను అభినందించారు.



# పల్టీకొట్టిన ఆటో డీకొట్టిన కారు స్పాట్ లోనే ముగ్గురు


## ప్రాణాలు తీసిన పండగ ప్రయాణం

**చింతపల్లి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**

పండగ ప్రయాణం ప్రాణాలు తీసింది.నలుగురు యువకులు ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదంషత్తు ఆటో పల్టీ కొట్టడంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘట చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రంహైదరాబాద్ నుండి వస్తున్న ప్రమాదశత్తు ఆటో పల్టీ కొట్టడంతో ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొనగా ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. హైదరాబాదు నుండి దేవరకొండ మండలం మట్టిక తండా సొంత గ్రామానికి వస్తుండగా హైదరాబాద్ వెళుతున్న కారు బలంగా ఢీకొట్టగా మట్టిక తండాకు చెందిన రాత్లా వత్ భాస్కర్ 24, రాత్లావత్ వినోద్ 26, ఉల్చర్ల తండాకు చెందిన రమావత్ రవి 22, దుర్మరణం చెందారు. అదే విధంగా ఆటోలో ప్రయాణిస్తున్న ఉల్చర్ల తండాకు చెందిన జర్పుల కృష్ణకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.మృతుల




కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి ఎస్సై ముత్యాల రామూర్తి తెలిపారు.



# తహశీల్దార్ కార్యాలయాని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో

**మఠంపల్లి సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**



మఠంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం తహశీల్దార్ లావురి మంగా తో కలిసి మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ పరిపాలన అధికారులు ఆర్డీవో నీ శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

### దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా అన్నదానం

నిడమానూరు ,సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి): నిడమానూరు మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనం సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు వద్ద దుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రత్యేక పూజలు చేప్పటి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈకార్యక్రమంలో పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి ,ఉన్నం చిన్న వీరయ్య ,నందికొండ మట్టారెడ్డి , శిరిశాల యాదగిరి, వెంకటరమణ, అమ్మ వారి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అభ్యర్థులెవరో తేలనేలేదు... గ్రామాల్లో ఎన్నికల సందడి..

## -స్థానిక ఎన్నికలకు రెడీ అవుతున్న నాయకులు

**నిడమానూరు ,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**

:బరిలో ఉండే అభ్యర్థులెవరో తేలనేలేదు. కాని నిడమనూరు మండలంలో స్థానిక ఎన్నికల వాతావరణం ఊపందుకుంటుంది. ఎక్కడికక్కడ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొన్నది. రేపో..మాపో ఎన్నికలు జరుగబోతున్నాయా అనేలా పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి పార్టీలకు మద్దతు లభిస్తుంటుంది. కానీ ఎన్నికల ప్రక్రియ తెరమీదకు రాకముందే నుండి ఇప్పటివరకు నిడమానూరు మండలంలోని గ్రామాల్లో బరిలో ఉండే వారి మద్దతుకోసం గ్రామంలోని ముఖ్యమైన నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఆశావహులు విస్తృత సమావేశాలు జరుపుతున్నారు.టికెట్ కోసం నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు.




### -నువ్వా..? నేనా..?

మరికొన్ని గ్రామాల్లో నువ్వా..? నేనా..? అనే పోటీ నెలకొంది.ఇక ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా నియోజకవర్గ నేతలను కలిసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ నాయకుల మద్దతు కోసం ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం శ్రమించిన నాయకులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు.

### -రిజర్వేషన్లు ఖరారు... పెరుగుతున్న ఆశావాహులు

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయడంతో శనివారం రిజర్వేషన్లను ఖరారు చేశారు. మండలంలో మొత్తం 13ఎంపీటీసీ స్థానాలు,1 జెడ్పీటీసీ స్థానం ఉన్నాయి. శనివారం ఇందులో జెడ్పీటీసీ ఎస్సీ జనరల్ కాగా ఎంపీపీ ఎస్సీ మహిళ ప్రకటించారు.

### -ఎంపీ టీసీ రిజర్వేషన్స్ ఇవే..

మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. రాజన్నగూడెం బీసీ మహిళ, నిడమనూరు -1 బీసీ జనరల్, నిడమనూరు -2 బీసీ జనరల్, తుమ్మడం బీసీ మహిళ, బంకాపురం బీసీ జనరల్, వేంపాడు బీసీ మహిళ, ముప్పారం ఎస్సీ జనరల్, ముకుందాపురం ఎస్సీ మహిళ, ఎర్రబెల్లి ఎస్సీ జనరల్, నారమ్మగూడెం జనరల్ మహిళ, వల్లభాపురం జనరల్, మారుపాక జనరల్ మహిళ, ఊట్కూరు జనరల్ స్థానాలను కేటాయించారు.

### -సర్పంచ్ రిజర్వేషన్స్ ఇవే..

మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలల్లో రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి గుంటుపల్లి బీసీ జనరల్, గుంటుకగూడెం బీసీ మహిళ, ఇండ్లకోటయ్యగూడెం బీసీ జనరల్, నిడమనూరు బీసీ మహిళ, పార్వతిపురం బీసీ మహిళ, శాఖాపురం బీసీ జనరల్, తుమ్మడం బీసీ మహిళ, వల్లభాపురం బీసీ జనరల్, వేంపాడు బీసీ జనరల్, వెంగన్నగూడెం బీసీ మహిళ, వెనిగండ్ల బీసీ మహిళ, ఎర్రబెల్లి బీసీ జనరల్, బొక్క మంతలపాడు ఎస్సీ మహిళ, మారుపాక ఎస్సీ జనరల్, ముప్పారం ఎస్సీ జనరల్, రాజన్నగూడెం ఎస్సీ జనరల్, సూరేపల్లి ఎస్సీ మహిళ, ఊట్కూర్ ఎస్సీ మహిళ, రేగులగడ్డ ఎస్టీ జనరల్, బంకాపురం జనరల్ మహిళ, బంటు వారి గూడెం జనరల్ మహిళ, మార్లగడ్డ క్యాంపు జనరల్, ముకుందాపురం జనరల్ మహిళ, నందికొండవారిగూడెం జనరల్, నారమ్మగూడెం జనరల్, సోమరిగూడెం జనరల్ మహిళ, వడ్డెరిగూడెం జనరల్ మహిళ, వెంకటాపురం జనరల్, ఎర్రగూడెం జనరల్ గా ఖరారైయ్యాయి.

– రిజర్వేషన్స్ ఖరారు కావడం పెరుగుతున్న ఆశావాహులు మధ్య తీవ్ర పోటీ..

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలలో ఆశావహులు ఇప్పటినుంచే తామంటే తాము బరిలో నిలుస్తున్నామంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత ఖర్చయినా భరిస్తూ పోటీలో నిలిచి గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వల్ప మెజారిటీతో ఓడిన అభ్యర్థులు సైతం ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతామని ప్రణాళికలను సైతం రూపొందించుకుంటున్నారు. అందులో భాగంగా గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు మాటామంతీ కలుపుతున్నారు. ఈసారైనా గెలిపించాలంటూ వేడుకుంటున్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొంది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు నిదర్శనం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి అన్నారు,పైలన్ బస్టాండ్ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానకి రెడ్డి హాజరై ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నామని తెలిపారు,మహిళలందరూ కూడా ఇంత ఉత్సాహంగా పాల్గొనడము చాలా సంతోషకరమని అన్నారు,ఈ సద్దుల బతుకమ్మ వేడుకల్లో అందంగా బతుకమ్మలను పేర్చిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు,మల్లికార్జునరావు,బిసి నాయకులు మంజుల రామదాసు, యాదగిరి,శ్రీను,శంకర్,సాయి,అక్బర్, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



**పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

బతుకమ్మ ఉత్సవాల లో భాగంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో దుర్గమాత కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు వేద పండితులు వారణాసి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో ఒక్కొక్క రోజు ఒక అవతారంగా అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు.

# జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) అమలు



**భువనగిరి సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.స్థానికసంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.హైదరాబాదు నుండి స్టేట్ ఎలక్షన్ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలిపారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఏసీపి రాహుల్ రెడ్డి రాహుల్ రెడ్డి,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అధినేత కలెక్టర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# గంగ ఒడి చేరే గౌరమ్మకు ఘనంగా వీడ్కోలు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా సద్దుల బతుకమ్మ

## మహిళలతో కలిసి ఆడి పాడిన ఎమ్మెల్యే బి ఎల్ అర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**





తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులుగా తీరక్క పూలతో, పేర్లతో గౌరమ్మను బతకమ్మగా కొలుస్తూ ఆడి పాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని దైవంగారాదించే బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున సద్దుల బతుకమ్మ గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఊరు వాడ ఏకమై మహిళలంతా బతకమ్మలను పేర్చి ఓచోట చేర్చి నైవేద్యం పెట్టి పూజలు చేస్తారు. రాత్రి వరకు ఆటపాటలతో కొలిచి అనంతరం గ్రామాల్లోని నీటి వనరుల్లో నిమజ్జనం చేస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )పాల్గొని, మహిళలతో కలిసి ఆడి పాడి వేడుకల్లో సందడి చేశారు. పోయిరా గౌరమ్మ.. పోయిరా తల్లి.. మల్లొచ్చే ఏడాది తిరిగిరా మాయమ్మా... అంటూ గౌరమ్మకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ముందు తరాలు కొనసాగించేలా ఆనవాయితీగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందే కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్గొండ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవన్లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా నాణత్య ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. రైస్ మిల్లర్లు ముందుగానే బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందే కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు. లారీల సమస్య రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుండి ఎక్కడ కమిషన్లు తీసుకోవద్దని, ఒకవేళ అలాంటివి ఏమైనా తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యానికి సంబంధించి నాణ్యత పై డివిజన్, మండలాల వారిగా కమిటీలను నియమించనున్నట్లు కాగా ఈ సంవత్సరం జిల్లాలో ఖరీఫ్లో 6,30,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అంచనా వేయడం జరిగిందని, ఇందులో 1,65,000 మె. టన్నుల సన్నధాన్యం, తక్కినది దొడ్డు ధాన్యం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ దాన్యానికి క్వింటలుకు 2389 /-రూపాయలు, సాధారణ రకానికి2369/-రూపాయలు మరియు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్లు



ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, పౌర సరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యానాయక్, ఆర్టీవో లావణ్య, ఏఈవోలు, ఐకెపి ఇన్చార్జీలు, పిఎసిఎస్ ఇన్చార్జీలు, ఏపీఎంలు,



ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, నల్గొండ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర**

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్**

**గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలీస్ పరంగా అవసరమైన బందోబస్తు ఏర్పాటు**

**నల్గొండ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**







రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదినికి తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ఆదేశించిన ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18 , రెండవ విడతన చండూరు, మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు, రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 996 బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉన్నాయని, ఎన్నికలపై ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించానున్నామని, ఎన్నికల సందర్భంగా ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు .చ తప్పకుండా కచ్చితంగా అమలు చేసే విధంగా సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలీస్ పరంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడమే కాకుండా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను పటిష్టం చేస్తామని ,కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏసీపి మౌనిక, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి, రమణా రెడ్డి, శ్రీదేవి, డిఈఓ బిక్షపతి, ఆర్టీవో లావణ్య,ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# సోయి లేకుండా మాట్లాడుతున్నా బిఆర్ఎస్ చెంచాలు

### ప్రాజెక్టుల పేరుతో పేదల సొమ్మును దోచుకున్న బి ఆర్ ఎస్

### జగదీష్ రెడ్డిని గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే అడ్మిట్ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు

### నల్లగొండ సెంటర్లో చర్చకు రావాలని సవాల్ చేసిన

### డిసిసిఅధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**నల్గొండ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో అధికారంకోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ చెంచాలు సోయి లేకుండా మాట్లాడుతున్నారని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి తో కలిసి బిఆర్ఎస్ బాకీ కార్డుల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు.గడిచిన 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రాజెక్టుల పేరుతో పేదల సొమ్మును దోచుకుతుందని విమర్శించారు.పేద ప్రజలకు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. ఎస్సీలకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని చెప్పి బాకీపడిందని ఎద్దేవా చేశారు. అదేవిధంగా రైతులకు రుణ మాఫీ ఐదు సంవత్సరాల వడ్డీ బాకీ, నిరుద్యోగులకు నెలకు రూ.3000 బాకి పడిందన్నారు.ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాకీ పడిందన్నారు. వీటన్నింటినీ విస్మరించి ప్రజలను మోసం చేసిందని అన్నారు. బిఆర్ఎస్ హయంలో మంత్రిగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న జగదీష్ రెడ్డిని గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటనే అడ్మిట్ చేయాలన్నారు. తిప్పర్తిలో ఆరు గ్యారెంటీలపై విడుదల చేసిన కార్డుపై నల్లగొండ సెంటర్లో చర్చకు రావాలని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక 24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మీకు, మీచెంచాలకు లేదని అన్నారు. నల్లగొండ అభి వృద్ధిపథంలో ముందుకు పోతుందని స్పష్టం చేశారు. అన్ని ప్రాజెక్టులను పెండింగ్ పెట్టిన ఘనత మీ కెసిఆర్ దని ఎద్దేవా చేశారు. ఏనాడు కేసీఆర్ అసెంబ్లీ లో చర్చకు రాకుండా ఫామ్ హౌస్ లో నిద్రపోతున్నాడని తెలిపారు. కాళేశ్వరం పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నది వాస్తవ%శీ% కాదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని పేర్కొన్నారు.మీరు ధర్నా చౌకులు ఎత్తేస్తే తిరిగి ధర్నా చౌక్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి సూర్యాపేటలో గెలిచిన ఒక్క సీటు కూడా రాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ ముందుకెళుతుందని చెప్పారు. కొన్ని గ్యారెంటీలు అమలు కాకపోవటం టిఆర్ఎస్ చేసిన అప్పులే ముఖ్య కారణమని అన్నారు.

జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని పేర్కొన్నారు.ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమపడ్డ కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష మె జార్టీతో గెలుపొందడం ఖాయం

నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దక్కుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో గెలుపొందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డి, ధర్వేశిపురం దేవాలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గా అధ్యక్షులు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు నవీన్ గౌడ్, పిల్లి యాదగిరి యాదవ్, కిన్నెర అంజి, పెరికే చిట్టి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# నాంపల్లిలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**నాంపల్లి, సెప్టెంబర్,29(ప్రజా జ్యోతి):**

దేవి శవన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మార్కండేయ స్వామి, వివిధ గ్రామాలలో పలు ఆలయాల వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా అంబరాన్నంటాయి. మహిళలు తంగేడు, గునుగు, గుమ్మడి, కలువ, బంతిపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఒక దగ్గర పెట్టి ముందుగా మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో గౌరమ్మ దేవిని ఆరాధించారు. చిత్తు చిత్తుల బొమ్మ... శివుని ముద్దుల గుమ్మ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు, కోలాటం నృత్యం చేస్తూ సందడి చేశారు. భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. సద్దుల బతుకమ్మ సంబరాలను వీక్షించేందుకు జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంబరాల అనంతరం గ్రామ శివారులలో వాగులు, చెరువుల్లో పోయిరా... పోయిరా బతుకమ్మ అంటూ సాగనంపారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరుపున

### బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

సంస్కృతి సంప్రదాయాలకు పత్రిక బతుకమ్మ పండుగని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు.జిల్లా పోలీస్



కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఎస్పీ సూచనల మేరకు ఏఎస్పి మౌనిక ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..వివిధ రకాల పూలతో బతుకమ్మను అద్భుతంగా పేర్చి బతుకమ్మ పండుగనునిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం మహిళలకు ఎంతో అద్భుతమైన అనుభూతిని ఇస్తుందన్నారు. మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సాహంగా జరుపుకోవడం వారిలో చైతన్యాన్ని పెంపొందిచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, సిఐలు రాము,మహా లక్ష్మయ్య,రఘువీర్ రెడ్డి, ఆర్.ఐలు సంతోష్, శ్రీను,సూరపు నాయుడు,హరిబాబు, మహిళా యస్.ఐలు శ్రావణి,మౌనిక, విజయ బాయి,డీపీఓ మహిళా సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాదారపు దశరథ పుట్టిన రోజున 100 మందికి అన్నదానం



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం నల్గొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు రాదారపు గోపాల్,కుమారుడు రాదారపు దశరథ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికి 100మందికి అన్నదానం చేయడం జరిగింది. దశరథ మాట్లాడుతూ ఈ సంస్థ లో 4వ సారి అన్నదానం చేపియడం. చాలా గర్వంగా ఉంది. మా ఇంట్లో ప్రతి ముఖ్యమైన రోజులను నిరుపేదల మధ్య జరుపుకోవడం గొప్పనే.మన జన్మకు ఒక కారణం ఉండాలి. అలా ఉండాలి అంటే ఇతరులకు మనం సహాయం చేసేవిధంగా ప్రతి పని ఉండాలి అని తెలియజేసాడు.

# సరస్వతిదేవి అలంకరణలో కనకదుర్గ అమ్మవారు

### -కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నిడమనూరు,సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి): నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం కనకదుర్గమ్మ దేవాలయంలో, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మలు,దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండలంలో భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి కోరారు. సోమవారం చౌటుప్పల్ సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా పత్తి సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. భారీ వర్షాల కారణంగా పత్తి చేను పూత, కాయలు రాలిపోయాయని, వెంటనే ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పత్తి పంటలను అంచనా వేసి ఎకరాకు ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడత రామలింగం, రొండీ నరసింహ, బత్తుల సుధాకర్, టంగుటూరి రాములు, బెదరకోట యాదయ్య, దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# రేషన్ డీలర్లకు కమిషన్ ఇప్పించాలి

## రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి



**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి రావాల్సిన కమిషన్ వెంటనే ఇప్పించాలని రేషన్ డీలర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు.. ప్రజా పంపిణీ వ్యవస్థలో భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్ర డీలర్లు పారదర్శకంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలో పంపిణీ వ్యవస్థను మొదటి స్థానంలో నిలిపారనీ, పంపిణీలో మొదటి స్థానంలో నిలిపి ప్రజల మన్నలను పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తున్నా కానీ ప్రభుత్వము డీలర్ల సమస్యలను తీర్చటం లేదన్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు 6 నెలల సెంట్రల్ కమిషన్ విడుదల కాలేదు. అలాగే సెప్టెంబర్ మాసపు స్టేట్ కమిషన్ కూడా విడుదల కాలేదనీ, దీంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ అప్పులు చేసి రేషన్ షాపులు నడుపుతు, తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం దసరా, దీపావళి పండుగల పూట కూడా డీలర్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు దాపురించాయనీ, కావున డీలర్ల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డీలర్లకు రావాల్సిన మొత్తం కమిషన్ విడుదల చేయించేందుకు కృషి చేయాలన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్లలో వే బ్రిడ్జిలు, తూకం చేయకుండా ఈ పాస్ మిషన్లపై డీలర్ల వేలిముద్రలు తీసుకొని డైరెక్ట్ గా ఒక్కో బస్తా 50 కేజీల చొప్పున ఉంటాయని బియ్యం సరఫరా చేస్తున్నారనీ, అందులో గన్ని బ్యాగులకు చిరుగులు పడి 48, 49 కేజీలు ఉన్నా కానీ వాటిని కూడా 50 కిలోల చొప్పున ఉంటాయని లెక్క కట్టి షాపులకు సరఫరా చేస్తున్నారు. దానితో తనిఖీ అధికారులు వచ్చి తనిఖీ చేసినప్పుడు స్టాకు లో తేడాలు ఉండటం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా 6 ఏ కేసులకు గురి అవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే ప్రతి రేషన్ డీలర్ కు రూ. 5000 గౌరవ వేతనం, రూ. 300 కమిషన్ ఇస్తామని ప్రభుత్వ మర్చిపోయిందని గుర్తు చేశారు. వెంటనే డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ నల్గొండ పట్టణ మండలా ల రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలోకెల్లా తెలంగాణలో ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు...పూల మధ్యలో గౌరమ్మను పేర్చి ఆ అమ్మను పూజిస్తూ తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద, ధనిక, చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసిమెలిసి జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే తల్లిగా ప్రకృతినే దైవంగా భావిస్తూ ఎక్కడా లేని విదంగా తొమ్మిది రోజులు పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతం అన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

చింతలపాలెం, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు. మహిళలు తంగేడు, గునుగు, గుమ్మడి, కలువ, బంతిపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఒక దగ్గర పెట్టి ముందుగా మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో గౌరమ్మ దేవిని ఆరాధించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలు, కోలాటం నృత్యం చేస్తూ సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సంబరాలను వీక్షించేందుకు జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

## చంద్రబాబు 15 ఏళ్ల పదవిలో ఏం చేశారు

## మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం

**అమరావతి,**

ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు.

# రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**చండూరు 29 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలోనే తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.పూల మధ్యలో గౌరమ్మను పేర్చి ఆ అమ్మను పూజిస్తూ తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. పేద ధనిక చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలిసిమెలిసి అందరం జరుపుకునే పండుగ





బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే తల్లిగా ప్రకృతినే దైవంగా భావిస్తూ ఎక్కడా లేని విదంగా తొమ్మిది రోజు లు పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతం అన్నారు.లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి ఈ బతుకమ్మ వేడుకల్లో రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ఉధృతంగా కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్ళు

## ఆకట్టుకున్న హరివిల్లు అందాలు

## ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

## సాగర్ కు 6 లక్షల 25,810,దాటిన ఇన్ ఫ్లో

## ఈ సీజన్ లో అధికంగా ప్రవహిస్తున్న వరద ప్రవాహం



## జలాశయం నీటిమట్టం 585.20.. అడుగులు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా కృష్ణమ్మ నాగార్జున సాగర్ జలాజయానికి ఉరకలేస్తుంది,సోమవారం ఉదయం అందాల హరివిల్లు కృష్ణమ్మ ఒడిలో దర్శనమిచ్చి,ఈ హరివిల్లు పర్యాటకులకు కనువిందుగా మారింది మరోవైపు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 6 లక్షల 25,810,దాటిన ఇన్ ఫ్లో క్యూసెక్కుల వరద నీరు ఉధృతంగా ప్రాజెక్టుకు కొనసాగు, ఈ సీజన్ లో అత్యధికంగా సోమవారం సాయంత్రానికి నీటి ప్రవాహం పెరిగింది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు



అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 5,76,284,క్యూసె క్కుల నీరు,విడుదల చేస్తున్నారు,ఇందులో 8 గేట్లు 20 అడుగులు,18,గేట్లు15 అడుగుల ఎత్తు విడుదల చేశారు,జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం585.20 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 298.0120,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,533,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 5,582,క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,211 క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 12,00,క్యూసెక్కులు,నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 6,25,810,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

